జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 29 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6



## ఆకస్మికంగా కస్తూరి గాంధీ బాలికల పాఠశాల తనిఖీ

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



2 లో...





# బాబోయ్ డీజిల్... దొంగలు...

2 లో..

పార్కింగ్ చేసిన వాహనాలే వీరి టార్గెట్

స్మార్ట్ సిటీ లో పనిచేయని సిసి కెమెరాలు

గగ్గోలు పెడుతున్న లారీ డ్రైవర్లు

పోలీస్ పెట్రోలింగ్ నిఘా జాడేది

బంగారం చోరీ కోసం కన్నాలు వేయడం చూశాం. ట్యాక్సులు తప్పించుకొనేందుకు బంగారం అక్రమ రవాణా గురించి విన్నాం కానీ ఇప్పుడు పెరుగుతున్న ధరలతో డీజిల్ బంగారంలా మారింది. ఈ ఇంధనం ధర రూ.వందకు చేరుకోవడంతో దొంగలు హైవేలపై చోరీలకు తెగబడుతున్నారు. రాత్రి వేళ పార్కింగ్ చేసిన వాహనాలను టార్గెట్ చేస్తూ డీజిల్ చోరిచేసి తక్కువకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. నగరంలో రోడ్ల పక్కన రాత్రివేళ నిలిపి ఉంచిన లారీల ట్యాంకులకు ఉన్న వైర్లను కట్ చేసి ఓ ముఠా డీజిల్ ను దొంగిలించుకు పోతోంది. గత కొన్ని రోజులుగా ఈ తంతు కోనసాగుతోంది. దీంతో ఆయా వాహనాల యజమానులు ఉదయం లేచి చూసేసరికి ట్యాంకుల్లో ఆయిల్ లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.

◆ కరీంనగర్ క్రైమ్, ప్రజాజ్యోతి





సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే...

పూలే వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్...

## జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి...

*చిగురుమామిడి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి )*

మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంసుందరగిరిగ్రామంలోమహాత్మాజ్యోతిరావుపూలేవర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి,సిద్దిపేట గ్రంథాలయసంస్థచైర్మన్లింగమూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్,ఇతర ముఖ్య నేతలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘూ సంస్కర్త ,మానవతావాది మహాత్మాజ్యోతిరావు పూలే అని,సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని,తల్లిదండ్రులు ఒక పూట తినకున్న మీ పిల్లలను మంచిగా

మిగతా 2 లో...

## అకాల వర్షాల దృష్ట్యా రానున్న మూడు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



*పెద్దపల్లి / సుల్తానాబాద్ నవంబర్ 28(ప్రజా జ్యోతి )*

రానున్న మూడు రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసినధాన్యాన్నిఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆకస్మికంగా కస్తూరి గాంధీ బాలికల పాఠశాల తనిఖీ



**మల్లాపూర్, నవంబర్ 28,ప్రజాజ్యోతి:** విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల ని, విద్యార్థుల కు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు.భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల గా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్డిఓ శ్రీనివాస్ కు ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని,పాఠశాల నిర్వహణలో కాని,భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,డిఇఓ రామ్, ఎమ్మార్వో వీర్ సింగ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి...

(మొదటి పేజీ తరువాయి...)

చదివిపించాలి అనే మంచి మనసున్న వ్యక్తి అని,అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుందన్నారు.తెలివి ఎవరికి సొంతం కాదని,జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని సూచించారు.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదని,అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,సమయానికి తినాలన్నారు.ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలన్నారు.అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నమని వారి ఆలోచన విధానం ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో మధుసూదన్,గ్రామపంచాయతీ కార్యదర్శి పత్తెం మంజుల,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాచనపల్లి, పాపక్కపల్లి గ్రామాల్లో వైద్య శిబిరం



**జమ్మికుంట, నవంబర్28, ప్రజాజ్యోతి:** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాచనపల్లి గ్రామములో డాక్టర్ ఫర్హాను ద్దీన్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు... ఈ వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 6 గురు జ్వర పీడితులకు ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేశారు. 5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది.. పాపక్కపల్లి గ్రామములో డాక్టర్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 69 మంది గ్రామస్తులకి మందులు పంపిణీ చేశారు.. ఈ రెండు గ్రామాలలో వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించనైనది. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమములో డాక్టర్స్ రాజేష్ కుమార్, ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్స్ సదానందం,కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎంలు సావిత్రి, రమ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కవిత, లక్ష్మి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబోయ్ డీజిల్ దొంగలు

**కరీంనగర్ క్రైం, నవంబర్ 28,ప్రజాజ్యోతి,** కరీంనగర్ ఆటోనగర్ లో హైవే పక్కన లీజుకు తీసుకున్న ఓ స్థలంలో ఈ నెల 26న రాత్రి ఆరు లారీలను పార్కింగ్ చేశారు,అలసిపోయిన డ్రైవర్లు నిద్రలోకి జారుకున్నారు.ఇదే అదునుగా డీజిల్ దొంగలురెచ్చిపోయారు. మూడు లారీల ఆయిల్ ట్యాంకర్ల క్యాప్ లను,లారీ ఇండికేటర్ వైర్లను తొలగించి సుమారు 850 లీటర్ల డీజిల్ ను పీల్చేశారు,ఈ నెల 27న ఉదయం 3,4 గంటల సమయంలో ఈ ఘటన జరిగిండంతో స్థానికంగా కలకలం రేపింది. దానికంటే ముందు నాలుగు రోజుల ముందు ఇదే సంఘటన తీగల బ్రిడ్జి వద్ద జరిగింది,నగరంలో డీజిల్ చోరీ జరగడంతో డ్రైవర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా నుంచి తమను రక్షించాలని పోలీసులను కోరుతున్నారు.లారీ డ్రైవర్లు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు సమాచారం,

### స్మార్ట్ సిటీ లో పనిచేయని సిసి కెమెరాలు

డీజిల్ చోరీ సంఘటన జరిగిన ప్రాంతం ప్రక్కనే హైవే రోడ్డు ఉన్నది,రాత్రి సమయాల్లో తమ వాహనాలను డ్రైవర్లు పార్క్ చేసి విశ్రాంతి తీసుకుని తెల్లవారుజామున వెళుతుంటారు.స్మార్ట్ సిటీ లో హైవే పరిధిలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి పని చేయకపోవడం వల్లే డీజిల్ దొంగలు సులువుగా డీజిల్ ను దొంగిలించారనేది స్పష్టంగా తెలుస్తుంది.హైవే పై నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచార సేకరణ కోసం జాతీయ రహదారి వెంట ఉన్న అన్ని డాబాలు, హోటల్స్, పంచర్ కొట్లు,షాపుల వద్ద కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు గతంలోనే ఆదేశాలు జారీ చేశారు. అయినా చాలా హోటల్స్, డాబాలు, దుకాణాల వద్ద సరైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉన్న కెమెరాలు పనిచేయకపోవడం వల్ల దొంగలు చెలరేగిపోతున్నారు.

### పెట్రోలింగ్ నిఘా జాడేది

రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం లేదని దాని వల్లే రహదారి వెంట పార్కింగ్ చేసి ఉన్న వాహనాల నుంచి డీజిల్, పెట్రోల్, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దొంగలు రెండు మూడు రెక్కీలు వేసి అర్ధరాత్రి దాటిన తర్వాత 2 నుంచి 3 గంటల ప్రాంతంలోనే చోరీలు పాల్పడ్డాడుతున్నట్లు సమాచారం,సులువుగా లారీల నుంచి డీజిల్,బైక్ ల్లోని పెట్రోల్ చోరీ చేస్తున్నారు.రాత్రి సమయంలో పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని బాధితులు,నగర ప్రజలు కోరుతున్నారు.

## మాలల సింహ గర్జన మహాసభను విజయవంతం చేద్దాం

### మందకృష్ణ మాదిగ నోరు అదుపులో పెట్టుకో

### గడ్డం వివేక్ పైన దుష్ప్రచారం చేస్తే నాలుక కోస్తాం

### డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు మాల మహానాడు ఆఫ్ ఇండియా



**జమ్మికుంట, నవంబర్28, ప్రజాజ్యోతి:** జమ్మికుంట మండలంలోని ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి మాదాస్ మహేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు...ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పసుల రాంమూర్తి హాజరు అయ్యి ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం భావ్యం కాదు అన్నారు.. వర్గీకరణ మనువాదుల కుట్ర రిజర్వేషన్లను తొలగించే కుట్ర దగా చేస్తుంది అని మండిపడ్డారు మందకృష్ణ మాదిగను పావుగ వాడుకుని దళితుల మధ్య చిచ్చు 30 సంవత్సరాల నుండి అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు.. మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే జాతీయ అధ్యక్షునిగా నియమించాలని హితువు పలికారు...మందకృష్ణ మాదిగ మాలలను కించపరచడం పై అంబేద్కను డాక్టర్ వివేక్ వెంకటస్వామి పై చులకన హేళన అవమాన పరుచడం చేస్తే నాలుక బయటకి లాగి కోస్తామని హెచ్చరించారు.. కాంగ్రెస్ పార్టీని మాలలు మొదటి నుండి సపోర్ట్ చేశారని దానికి బదులు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంజీవయ్య ను ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులుగా ఖర్గేకు అవకాశం ఇచ్చార అని మందకృష్ణకు మాదిగలకు బీజేపీ పార్టీకి ప్రేమ ఉంటే లక్ష కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోమని అన్నారు. మాలలు అంబేద్కర్ వాదాన్ని రాజ్యాంగాన్ని బ్రతికించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు..మాలల పై ఏడ్వడం కంటే 15% నుండి 30 శాతంకు పెరిగినము 30 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుదాము అని కోరుతున్నామన్నారు మనువాద బిజెపి పార్టీ మనువాద కుట్రను వీడనాడి రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రాజ్యాంగం మీద ప్రమాణం చేశాడని, ఆ ప్రకారం పరిపాలన ఉండాలన్నారు రాష్ట్రం లోని గ్రామాల పట్టణాల నుండి మాలలు ప్రజలు మహిళలు యువకులు, విద్యార్థులు ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి విజయవంతం చేయాలని డాక్టర్ పసుల రాంమూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేదరి నరేందర్, జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి, కాశమల్లే రమేష్, బిట్ల మోహన్ మండల అధ్యక్షులు ,భోగం నరసయ్య, బిట్ల చంద్రమౌళి, భోగం రాజు చిన్న,బొగం రాజు పోతుల కిషోర్, తోకల పవన్, రౌతు విగ్నేష్,రౌతు సన్నీ,పోతుల రాజేష్,కట్ట రాజేందర్,గొల్ల సంపత్,పోతుల దిలీప్ తాడెం మహేందర్,పాల్గొన్నారు...

## గంగాధర పోలీసులను అభినందించిన సీపీ



**కరీంనగర్ క్రైం, నవంబర్ 28,ప్రజాజ్యోతి**

గంటల వ్యవధిలో పోగొట్టుకున్న 10 తులాల బంగారు ఆభరణాలు బ్యాగును రికవరీ చేసి బాధిత మహిళకు అప్పగించిన గంగాధర ఎస్సై అతని సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు,గురువారం కమిషనరేట్ కార్యాలయంలో ఎస్సై నరేందర్ రెడ్డి అతని సిబ్బందికి రివార్డ్ లతో పాటు ప్రశంసా పత్రాలు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అందజేశారు,కరీంనగర్ గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్వీన్ ఈ నెల 27న తన తల్లితో కలిసి కరీంనగర్ నుండి ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లికి బయల్దేరి ఇంటి దగ్గర దిగిపోయారు.బాధితురాలైన పర్వీన్ కాసేపటికే తన హ్యాండ్ బ్యాగు తప్పిపోయిందని గుర్తించి హుటాహుటిన గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పదించిన ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసారు.గాలింపు ప్రారంభించారు,అదేవిధంగా సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు సిబ్బంది సహాయంతో గంటల వ్యవధిలో బాధితురాలు ప్రయాణించిన ఆటో ను గుర్తించిన పోలీసులు ఆమె బ్యాగును, అందులో 10 తులాల బంగారాన్ని గుర్తించిన పోలీసులు బాధితురాలికి బుధవారం అందించారు.10 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగు అందులో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితురాలికి అందించడంలో కృషి చేసిన ఎస్సై నరేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణా రెడ్డి , కానిస్టేబుల్ మాణిక్యరెడ్డి, ప్రదీప్ లను సీపీ అభినందించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిని సన్మానించిన మాజీఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి



**చిగురుమామిడి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కంది తిరుపతి రెడ్డిని,డైరెక్టర్లు భారతి దేవి,మహమ్మద్ కుతుబుద్దీన్ లను మాజీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి శాలువాలు కప్పి గురువారం సుందరగిరిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం,మంత్రి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తిరుపతిరెడ్డిని పార్టీ అధిష్టానం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని బిక్షపతి పేర్కొన్నారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చిగురుమామిడి మండలానికి ఇవ్వడం హర్షనీయమని, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎస్సీ సెల్ మండలం మాజీ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా చూడండి





**– ఆకస్మికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**– జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

*మల్లాపూర్, నవంబర్ 28, ప్రజాజ్యోతి:*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్ ,కుస్థాపూర్ గ్రామంలో గురువారం సొసైటీ, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందో, ధాన్యానికి సంబంధించిన తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు, ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్నికి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలన్నారు.అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, డిఆర్డిఓ రఘు వరుణ్,ఎమ్మార్వో వీర్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎన్నికైన చొప్పదండి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు

*చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజా జ్యోతి ):*

నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎంపికైన చొప్పదండి సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ లోచదువుతున్నటువంటి విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం హర్షదాయకమని అన్నారు. చొప్పదండి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉన్నటువంటి మిగతా విద్యార్థులు కూడా రాష్టస్తాయి,జాతీయస్థాయి క్రీడలలో రానించే విధంగా ప్రభుత్వసహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకి పెద్ద పీట వేస్తామన్నారు. విద్యార్థులు చదువులలో రాణించడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాంకుమార్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ , విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా గోదావరి మహా హారతి



*గోదావరిఖని, నవంబర్ 28, (ప్రజాజ్యోతి )*

కార్తీక మాసం పురస్కరించుకొని గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో బుధవారం రాత్రి గోదావరి మహా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్వాన సమితి అధ్యక్షకార్యదర్శులు డా.శ్రీనివాస్,డా.లక్ష్మీ వాణి,డెంటిస్ట్ రమ్య చిరంజీవులు మాట్లాడుతూ నదులు పూజనీయమైనవని, ప్రకృతిలోని ప్రతీదీ భగవత్ స్వరూపముగా భావించడం సనాతన సంస్కృతి లో భాగమని,రాయి రప్ప చెట్టు పుట్ట ను పూజించడం అంతర్భాగమన్నారు.నదీ జలాలను పూజించే సంస్కృతి ఋగ్వేదం నుండి భారతీయులు అవలంబిస్తూ వస్తున్నారని , నలంద, తక్షశీల వంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి జ్ఞాన భిక్షను అందించాయన్నారు.దురదృష్టవశాత్తు 800 సంవత్సరాలు మొగులుల,విదేశీ పరిపాలనలో భారతీయ సంస్కృతి,జీవన విధానాన్ని విధ్వంసం అయిందని వాపోయారు.కార్తీక మాసోత్సవంలో మహిళలు దీపారాధన చేయడం శుభప్రదమన్నారు. అనంతరంవేద పండితులు ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో గోదావరి మాత కు నక్షత్ర హారతి, కర్పూర,ధూపహారతి,ఏకతదితరపంచహారతులు ఇచ్చారు.హారతి ఉత్సవసమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈసంపల్లి వెంకన్న, కృష్ణమూర్తి ఉత్సవ సమితి నాయకులు నలుమాసు సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, గుండ మంజుల, అంశాల వీరేశం, పొన్నం ఆంజనేయులు గౌడ్, కోడూరి రమేష్, శైలజ, రజిత, కృష్ణప్రియ, పద్మ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



*చొప్పదండి ,నవంబర్ 28 ( ప్రజా జ్యోతి ):*

జిల్లాస్థాయిలో కరీంనగర్ సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ ప్రజ్ఞాపాటవ పరీక్షలు గురువారం జరిగాయి .ఈ పోటీలలో 16 మండలాల నుంచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందినటువంటి పాఠశాలలటీమ్స్ జిల్లా స్థాయిలో పాల్గొన్నాయి. ప్రతిభాపాటవ పరీక్షలు జిల్లా సమగ్ర శిక్ష సహాయ సహకారాలతో జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల నుంచి చొప్పదండి మండలం అర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరవింద్, సాయి శ్రీ హర్షిత్ , శృభునిహస్ ప్రథమ స్థానంలో రావడంవల్ల రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం పట్ల మండల విద్యాధికారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నర్మద హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రావాలని జిల్లా పేరు నిలబెట్టాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



*చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ):*

మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 33 మందికి దాదాపు 10 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్దిదారులకు ఆయా గ్రామాల్లో అందచేశారు. ఈ సందర్భంగా వారు కష్టకాలంలో తోడుగా వారికి డబ్బులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్ యాదవ్, తోడేటి డేవిడ్, కొత్తూరు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, విద్యాసాగర్, చంద్రయ్య పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో భరోసా : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



*చొప్పదండి , నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ):*

ప్రమాదాలవల్ల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్షి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1.50 లక్షల పరిహారం మంజూరు అయింది. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భాదిత కుటుంబానికి చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థి విజేతకు అభినందనల వెల్లువ



*చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ):*

మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుధవారం రినవేబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో తృతీయ విజేతగా నిలిచిన రెవెల్లి పాఠశాల విద్యార్థిని కే.సాహిత్య ను ఆ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు,ప్రధాన కార్యదర్శి అంజయ్య లు నోటు పుస్తకాలు బహుమతిగా అందించి అభినందించారు. భవిష్యత్తులో పాఠశాలకు మరిన్ని విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.చదువులో రాణించే విద్యార్థులకు తమ వంతుగా ప్రోత్సాహం ఎప్పటికీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనందం,ఏఏపిసి చైర్మన్ సునన్య, లావణ్య,ఉపాధ్యాయులు కుమార్, సుమలత,రోజారాణి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# లైబ్రరీ ఆటోమేషన్ తో సత్వర సమాచార సేవలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్



**గోదావరిఖని, నవంబర్ 28, (ప్రజాజ్యోతి)**

విద్యార్థులకు మెరుగైన సత్వర సమాచార సేవలు అందించేందుకు లైబ్రరీ ఆటోమేషన్ ఎంతగానో ఉపయోగ పడుతుందని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓర్ఘూ అన్నారు.గురువారం కళాశాల లైబ్రరీలో ఆటోమేషన్ సేవలలో మొదటి దశ ఐన పుస్తకాలకు బార్ కోడింగ్ పక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్వర లోనే సాఫ్ట్వేర్ అఫ్ యూనివర్సిటీ లైబ్రరీస్(సోల్ 3.0) సహాయంతో పూర్తి స్థాయిలో లైబ్రరీ ఆటోమేషన్ సేవలు అందుబాటులోకి తెస్తామని,లోకల్ హోస్ట్ ద్వారా లైబ్రరీలో ఉన్న ప్రింట్ అండ్ ఇ రిసోర్సెస్ మొబైల్,డెస్కాప్ లేదా లాప్టాప్ ద్వారా వేగంగా తెలుసుకొవచ్చని తెలిపారు.విద్యార్థులకు,అధ్యాపకులకు దీని ద్వారా ఎంతో సమయం సేవ్ ఆవతుందన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ బార్ కోడ్ జెనెరేట్ చేసి పుస్తకాలకు అంటించారు.ఈ సందర్భంగా అధ్యాపకులతో పాటు కొంతమంది విద్యార్థులకు బార్ కోడెడ్ ఐ.డి అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ పల్లెర్ల శంకరయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఏ.సాంబశివరావు,ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ పి.సవిత,డాక్టర్ శారద,ఎన్ సి సి లెఫ్టనెంట్ బి.తిరుపతి,డాక్టర్ నరేష్,డాక్టర్ సురేష్,ఆంజనేయులు,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ కిరణ్మయి,జేకేసీ మెంటార్ ఉష రాణి,జాలజ,గురుమూర్తి,ఎం ఏ సేకుర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ కు వాటర్ ట్యాంకులు అందజేత



**చొప్పదండి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలోగురువారం జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థుల సౌకర్యార్థం 2 వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను అందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్య కొరకు, వారి పాఠశాలలో అవసరం ఉన్న సమస్యల ను తీరుస్తామని తెలిపారు.ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ 10వ తరగతి లో ఉన్నత స్థానం పొందిన విద్యార్థులకు రివార్డులు అందిస్తామని భవిష్యత్తు లో విద్యార్థిని విద్యార్థుల కు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఇలా అవసరం ఉందని తెలిపిన వెంటనే వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను ఏర్పాటు చేసిన లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ కు,చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ కార్యదర్శి కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్, లయన్స్ క్లబ్ కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ,క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, సభ్యులు తాటికొండ శ్రీనివాస్,తొడుపునూరి లక్ష్మయ్య,దూస రాము,తాటిపెల్లి అంజయ్య, సిరిపురం రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ





### గ్రంథాలయంలో నెల రోజులపాటు మధ్యాహ్న భోజనం అందిస్తానని వెల్లడి

### యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి

### వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా

### నిజామాబాద్ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 28, (ప్రజాజ్యోతి)**

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో,అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు.చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు.యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తానన్నారు.తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

# దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**చొప్పదండి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి లోని మణికంఠ వెంకటేశ్వర ఆలయంలో గురువారం అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం సంఘం మండల పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీర్, జామా మస్జీద్ అధ్యక్షుడు అబిద్ అలి, సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాక్, మొహమ్మద్ రషీద్ అలీ హసన్, షకీల్, జావీద్ ఖాన్, గౌసొద్దీన్, ఖాజా అలీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మునిగాల సుధాకర్ గౌడ్, బోడిగే వెంకన్న గౌడ్, ధర్మరాజ్, ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరీ శంకర్, పిట్టల మల్లేశం, వడ్లకొండ శ్రీనివాస్ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లోని

# విద్యార్థుల మరణాల పై సమగ్ర విచారణ జరిపించాలి

### ఏఐవైఎఫ్; రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్లపల్లి యుగంధర్

### రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఫుడ్ పాయిజన్

### గురుకులాల్లో కొనసాగుతున్న విద్యార్థుల మరణాలు

### ఘటనలు జరిగినప్పుడే పత్రికల్లో మీడియా ముందే

### స్పందిస్తున్న రేవంత్ సర్కార్

**కరీంనగర్ బ్యూరో,నవంబర్ 28, (ప్రజాజ్యోతి)**



రాష్ట్రంలోని పలు గురుకులాల్లో విద్యార్థులు విషజ్వరాల బారిన పడి మరణిస్తుంటే మరోవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై మరణిస్తున్నప్పటికీ రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకోవడం లేదని అఖిలభారత యువజన సమైక్య ఏవైఎఫ్ రాష్ట్ర నేత భామండ్లపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభం లోకి పూర్తిగా నెట్టివేయబడ్డాయన్నారు నేడు ఉన్న విద్యార్థులు రేపు ఉంటారో ఉండరో అన్న భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వికటించి అనేకమంది విద్యార్థులు తనువు చాలిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటున్నారని అన్నారు ఒకవైపు గురుకులాల్లో మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మరణాలపై సమీక్ష సమావేశ ఏర్పాటు చేసి దానికి గల కారణాలను రేవంత్ సర్కార్ సంబంధిత శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సమావేశ ఏర్పాటు చేయాలన్నారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి మరణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని బామండ్లపల్లి యుగంధర్ హెచ్చరించారు.

# సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశం

## పలు డిమాండ్లకు యాజమాన్యం అంగీకారం

*గోదావరిఖని, నవంబర్ 28, (ప్రజాజ్యోతి)*



సుదీర్ఘకాలం తర్వాత సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశం జరిగింది.గురువారం కొత్తగూడెం లో జరిగిన 50వ సమావేశంలో సంస్థ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) వివిధ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేసింది. కొన్ని సమస్యలను యాజమాన్యం అంగీకరించినప్పటికీ మరి కొన్ని సమస్యలు చైర్మన్ స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని హాజరైన సంస్థ డైరెక్టర్లు హామీ ఇచ్చారు.మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్స్,ట్రేడ్స్ మెన్ ఈపిఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి షూటబుల్ ఎంప్లాయిమెంట్ పై చర్చించారు. ఇందులో మైనింగ్ టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్మెంట్ ఇస్తామని,డిస్మిస్ అయిన జేఎంఇటి అందరినీ తిరిగి జేఎంఇటి లుగా తీసుకుంటామని,ట్రేడ్స్ మేన్,మిగిలిన డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసి పరిష్కరిస్తామని,ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను సంస్థ నిర్వహిస్తోందని,క్వాలిటీ,క్వాంటిటీ పెంచడానికి కాంట్రాక్టు కార్మికులకు కూడా సదుపాయం కల్పిస్తామని,ఈ.పీ ఆపరేటర్లు డి టూ సి, సి టూ బి ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బౌండ్ ప్రమోషన్లు ఇస్తామని,మెరిట్ స్కాలర్షిప్ లను గతంలో 2000 ర్యాంక్ ఉంటే, దీనిని ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇఇస్తామని, ఎస్ఆర్ పిఓసి సి.ఎస్.పి లను సపరేట్ చేసి ఇన్సెంటివ్ ఇస్తామని,వేజ్ బోర్డు లోలేని 11రకాల అలవెన్స్లను పెంచుతామని,కొత్త ఇన్సెంటివ్ పై కమిటీ వేసి పరిష్కరిస్తామని,ఎన్-1 తీసివేయడానికి ఆడిటు బోర్డులో ఆమోదం తీసుకొని అమలు చేస్తామని,ట్రేడ్స్ మెన్లకు జ్యురిడిక్షన్ అమలు చేయడానికి సర్క్యులర్ ఇస్తామని,క్యాడర్ స్కీంలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని,డిసెంబర్ నుండి మార్చి వరకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని అంగీకరించినట్లు గుర్తింపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు సీతారామయ్య,రాజ్ కుమార్ తెలిపారు.మారు పేర్లు,విజిలెన్స్,పెండింగ్ డిపెండెంట్ కేసులు,హెల్పర్ల విషయం డిసెంబర్ లో చైర్మన్ తో జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. ఈపీ ఆపరేటర్లకు చైర్మన్ తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ స్ట్రక్చర్ సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు మిరియాల రంగయ్య,కె.సారయ్య,కె.వీరభద్రయ్, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వంగ వెంకట్, రామ్ గోపాల్, అక్బర్ అలీ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులు



*కరీంనగర్ టౌన్, నవంబర్ 28, (ప్రజాజ్యోతి)*

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సంస్థ కార్యాలయంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది, సైకాలజిస్ట్, దయాల ఓంప్రసాద్ పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త, మంచి రచయిత అని, స్త్రీలకు, దళితులకు విద్యను ప్రోత్సహించడానికి ఎంతో కృషి చేసిన మహనీయుడని, కుల వ్యవస్థ నిర్మూలనకు సైతం ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.పులే అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని, ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడన్నారు. మొట్ట మొదటి సారిగా భారతదేశంలో బాలికల కోసం పాఠశాల ప్రారంభించిన ఘనత పులే జంటదే అన్నారు. పులే దంపతుల జీవితం ఎంతో మందికి ఆదర్శం అని ఓం ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాలనర్సు, అర్చన, భార్గవి, అజయ్, తదితరులు పాల్గొని పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# మధ్యాహ్న భోజన నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

*పెద్దపల్లి / సుల్తానాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)*



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో చిన్న సంఘటన కూడా జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత అంశం పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన విషయంలో రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న సంఘటనల పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని , పిల్లలకు అందించే ఆహారం నాణ్యత అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ ఉండదని స్పష్టం చేసిందని అన్నారు. మన జిల్లాలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో చిన్న తప్పు కూడా జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒక చిన్న సంఘటన జరిగిన విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేసే స్థాయికి సంఘటనలు జరుగుతున్నాయని ఇది అందరూ దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు ఆహారం అందించే ముందు రైస్, పప్పు ,కూరగాయల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజన ఆహారం వండే దగ్గర పరిసరాలు ఎలా ఉన్నాయో గమనించి శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఉన్న రైస్ నాణ్యతను ఒక సారి పరిశీలించాలని, బియ్యంలో ఎక్కడైనా పురుగులు పట్టినట్లు ఉంటే వెంటనే స్టాక్ చేంజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో పిల్లలతో పాటు హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు భోజనం చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలో వచ్చే త్రాగునీటి సరఫరా నాణ్యతను సైతం పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. నల్గొండలో నీటి ట్యాంకు లో మరణించిన కోతి పడిందని అటువంటి సంఘటనలు ఎక్కడ మన దగ్గర రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ మధ్యాహ్న భోజన నాణ్యత పెంచాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు భోజనం చేసే ముందు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు



*సుల్తానాబాద్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)*

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు.గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ నెల 28,29,30 తేదీలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం "చలో మహబూబ్ నగర్" వ్యవసాయ ప్రదర్శనలు, బహిరంగ సభ తో రైతు పండుగలు జరుపుకుంటున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేయడం పట్ల రైతన్నల కుటుంబాలలో చిరునవ్వులు వెల్లవిరుస్తూన్నాయని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి తీసుకు రావాలని రైతులను కోరారు. ఇప్పటి వరకు సిసిఐ ద్వారా 7,139 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్ళు చేసి రూ.లు 5,36.92,419/- పత్తి రైతులకు చెల్లింపులు జరిపినట్లు తెలిపారు.సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో 34 కేంద్రాల్లో, ఐకెపి ఆధ్వర్యంలో 11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, సనాతకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. 2024-25 సం. నాకు గాను మార్కెట్ కమిటీ ఆదాయం 2కోట్ల 80 లక్షలను ప్రభుత్వం నిర్ణయించిందని, నవంబర్ 2024 వరకు కోటి 70 లక్షల ఆదాయం వచ్చిందని అన్నారు. మండలంలోని రైతులు "చలో మహబూబ్ నగర్"కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్. మనోహర్ పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



*సుల్తానాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):*

మండల కేంద్రంలోని జవహర్ నగర్ నాలుగవ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక వార్డుకు చెందిన పెగడ పరుషరాములు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వేస్ట్ మారేడుపల్లి సికింద్రాబాద్ కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి తమ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. తమ ఆసుపత్రికి చెందిన బస్సు అందుబాటులో ఉంటుందని హైదరాబాద్ కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించిన అనంతరం తిరిగి మళ్లీ యధా స్థానానికి చేరుస్తామని ఆపరేషన్ అనంతరం నాలుగు సార్లు తమ సిబ్బంది ఉచితంగా వచ్చి పేషెంట్ కు అవసరమైన చికిత్స లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, స్థానిక యువత ఎల్లే రాజ్, రవీందర్, నరేందర్, వైద్య సిబ్బంది తోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పలువురు పాల్గొన్నారు

# గర్రెపల్లి గ్రంథాలయానికి 72 పుస్తకాల పంపిణీ

*సుల్తానాబాద్, నవంబర్ 28(ప్రజా జ్యోతి)*

సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి లోని గ్రంథాలయానికి 72 పుస్తకాలను జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గురువారం గ్రంథాలయానికి అందజేశారు. బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గర్రెపల్లి గ్రంథాలయాన్ని సందర్శించగా గర్రె పెల్లికి చెందిన నిరుద్యోగులు గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పుస్తకాలు కావాలని చైర్మన్ ను అడగగా వెంటనే స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంధాల శాఖ ద్వారా పుస్తకాలను అందించారు యువత నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి పేపర్లను పుస్తకాలను గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలను అన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రతి ఒక్కరు పాఠకులు వినియోగించుకోవాలని కోరారు.



## కస్తూర్బా పాఠశాలలో మెగా వైద్య శిబిరం

### సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**ఇల్లందకుంట, నవంబర్28, ప్రజాజ్యోతి:**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తులసీదాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలో గల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత, బయట నిలువ చేయబడ్డ బేకరీ ఫుడ్స్ కానీ ఇతర ఫాస్ట్ ఫుడ్ తినొద్దని వాటి వల్ల విరోచనాలు వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మధ్య చాలి బాగా ఎక్కువ ఉంటుందని,దీనికోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థుల కు వివరించారు. ఈ వైద్యశిభిరం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ లావణ్య, ఏఎన్ఎం, రోజా రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సైనిక్ విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ –2024 రాష్ట్ర స్థాయి పోటీలకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల విద్యార్థులు బి.రిశ్వంత్( పదవ తరగతి ), డి.హర్షిత్ (తొమ్మిదవ తరగతి ) కె.తేజేశ్వర్ (ఎనిమిదవ తరగతి ) ఎంపికయ్యారు. విద్యార్థులు సెయింట్ జార్జ్ స్కూల్, కొత్తపల్లిలో గురువారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ పోటీలలో ఎంపికైనందున, డిసెంబర్ నెలలో 14వ తేది నుండి 16వ తేది వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులను, మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి ( లైబ్రేరియన్ )ను, హౌస్ పేరెంట్స్‌ను, క్లాస్ టీచర్స్‌ను, అధ్యాపకులను, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ జి . శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, జె వి పి ప్రమోద్ రాజు అభినందించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళి

**సిరిసిల్ల, నవంబర్ 28 (ప్రజాజ్యోతి )**



సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ నగర్ జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులు జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పూలే విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం పూల మాల వేసి నివాళులు అర్పించారు. వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమానికి పూలే చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. నవ భారత నిర్మాణానికి బాటలు వేశారన్నారు. భారత జాతి మహాత్మగా పిలిచిన మొట్ట మొదటి వ్యక్తి జ్యోతి రావు పూలే అని గుర్తు చేసారు. జాతి అభ్యున్నతి పొందాలంటే మహిళా అక్షరాస్యతకు మించిన మార్గం మరొకటి లేదని ఎలుగెత్తి చాటిన మొదటి మహానుభావుడని, దానికనునంగానే తన సతీమణి ఐన సావిత్రీ భాయి పూలేను భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు అని, అభ్యుదయ భావాలు గల వారి జీవితం ప్రతి భారత పౌరుడికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగుల రమాదేవి, బోల్ల మంజుల, సామాల రమాదేవి, గూడూరి రవి కుమార్, పర్కాల రవిందర్, గంగా భవాని, సిరిపురం జ్యోతి పల్లెవేణి ఐలయ్య, జంగిటి భానుచందర్, రమాదేవి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వారోత్సవాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష





### వార్డులలో పనులు పూర్తి చేయాలి...

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్

**జమ్మికుంట, నవంబర్ 28, ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తో మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతలలోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలని, డ్రెయినేజీలలో పూడిక తీయడం శుక్రవారం నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడంజరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 % శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిది లోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పాటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు..

## బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి నివాళులు



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 28, (ప్రజాజ్యోతి )**

బిసి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి బీసీ సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు విశేష కృషి చేసిన భారత ప్రథమ సామాజిక తత్వవేత్త సమన్యాయ సత్యశోధకుడు జ్యోతిబాపూలే అని బడుగు,బలహీన,వర్గాల అభివృద్ధి కొరకు, విశేష కృషి చేశారని,విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని మహిళలకూ విద్య అవకాశం కల్పించిన పూలే ఒక గొప్ప సంఘసంస్కర్త ఆయన మార్గదర్శకాలు నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటీ స్వరూప,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమ మహేశ్వర్,యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, మహిళ విభాగం నగర అధ్యక్షురాలు సంద్ర సరిత,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**మల్లాపూర్, నవంబర్ 28, ప్రజాజ్యోతి:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక తత్వవేత్త, నిత్యస్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ముదిరాజ్ మహాసభ మల్లాపూర్ మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, మల్లాపూర్ ముదిరాజ్ యువత ఆయన విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలో కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు.వారి ఆశయ సాధనకు యువత ప్రతి ఒక్కరు కూడా పూలే దారిలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్లి మధు,ఉమ్మడి రాజు,బోండ్ల రవి,సరుగు రమేష్,బసరవేని రాజేష్,నెల్లి సుధాకర్,యమ నరేష్,యమ నవీన్,దాసరి రాజశేఖర్,ఉమ్మడి నివాస్,బోండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకులాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం



### ఫుడ్ పాయిజన్ అవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

### ఫుడ్ సేఫ్టీ అధికారులతో తనిఖీలు నిర్వహించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, మచ్చ రమేష్

**చొప్పదండి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

చొప్పదండి లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో గురువారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ గురుకులాలపై నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఫుడ్ పాయిజన్ అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని, రాష్ట్రవ్యాప్తంగా గురుకుల హాస్టల్ లో 49 మంది విద్యార్థులు చనిపోతే ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల హాస్టల్ లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు హాస్టల్స్, గురుకులాలకు సరఫరా అవుతున్న ఆహార వస్తువుల నాణ్యత పై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు అదేవిధంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయకపోవడం వలన చలిలో గజగజ వణుకుతున్నారనీ పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లను పంపిణీ చేయాలని, అదేవిధంగా అధికారులు సంక్షేమ హాస్టల్లో సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని,రాష్ట్రంలో విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించడం లేదని దీంతో సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేకమైన మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాకేష్, విష్ణు, శ్రీనివాస్, అనిల్, చరణ్, సంజయ్, హరీష్, సాత్విక్ అజిత్ ,వాసు తదితరులు పాల్గొన్నారు.